ఆలయం ముందు ఏర్పాటు చేసిన నోటీసు బోర్డు

వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి బ్రేక్

- కోర్టు కేసు పేరుతో పనులు నిలిపివేయాలని బోర్డు ఏర్పాటు
- మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డికి సైతం నోటీసులు

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. పట్టణంలోని మంజూర్‌నగర్‌లోని 209 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ స్థలంలో మాజీ ఎమ్మెల్యే వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం చేపట్టగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ స్థలం గోరంట్లకుంట చెరువు శిఖం భూమి అని, దీనిపై హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని తహసీల్దార్ శ్రీనివాసులు ఆలయం ఎదుట నోటీస్ బోర్డు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యే గండ్రకు తహసీల్దార్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ నోటీసులు పంపించారు. వారం రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని, నిర్మాణ పనులు జరుపొద్దని నోటీస్‌లో పేర్కొన్నారు. ఆలయ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కాగా ఇప్పటి వరకు అధికారులు ఎందుకు అడ్డుకోలేదని, ఇదే స్థలంలో నిర్మించిన అర్‌అండ్‌బీ అతిథి గృహం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల పనులను ఎందుకు ఆపలేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

గుడిపై రాజకీయం తగదు
- మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఆలయంపైన రాజకీయాలు చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ప్రభుత్వ స్థలంలో తాను వ్యక్తిగత నిర్మాణాలు జరుపడం లేదని, ఎన్నో ఇబ్బందులకు ఓర్చి ప్రజల కోసం ఆలయాన్ని నిర్మించానన్నారు. పక్కనే పూజారులు, సిబ్బంది నివాస సౌకర్యార్థం, ఆలయ సామగ్రి భద్ర పర్చుకోవడానికి అదనంగా గదులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఆలయ మెయింటెనెన్స్‌కు సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చు అవుతుందని, గదుల కిరాయి ద్వారా ఆదాయం సమకూరుతుందన్నారు. గుడిపైన సైతం రాజకీయాలు చేయడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచి నెల రోజులు కూడా కాకముందే ఇలాంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడడం సరికాదని, ప్రజలు గమనిస్తున్నారన్నారు. రేగొండ ఎంపీపీ అవిశ్వాస పరీక్షను సైతం కలెక్టర్‌తో కలిసి అడ్డుకోవడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కమిషనర్, తహసీల్దార్ తనకు నోటీసులు పంపించారని, వాటికి సమాధానమిస్తానని రమణారెడ్డి తెలిపారు.

23న ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 21: మంజూరునగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో 23న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

గండ్ర జ్యోతి

సాఫీగా ఆఖరి మజిలీ

కేసీఆర్ ప్రభుత్వంలో తీరిన ప్రజల కష్టాలు

- అన్ని వర్గాలకు సౌకర్యంగా వైకుంఠ ధామాలు

ములుగులోని వైకుంఠ ధామం

ములుగు, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : గతంలో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలు నిర్వహించేందుకు బంధువులు అనేక కష్టాలు ఎదుర్కొనే వారు. చెరువు శిఖం, బీడు, ఇతరులు వాడకుండా వదిలేసిన భూముల్లో ఇబ్బందులు పడుతూ ఆఖరి మజిలీ పూర్తి చేసేవారు. ప్రస్తుతం గ్రామాల్లో అలాంటి దుస్థితి లేదు. స్వరాష్ట్రం ఏర్పాటైన అనంతరం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పల్లె ప్రగతిలో భాగంగా వైకుంఠ ధామాలు నిర్మించడంతో ప్రజలకు కష్టాలు తీరాయి. సకల సౌకర్యాలతో ఊరూరా ఏర్పాటు చేసిన వైకుంఠ ధామాలు అన్ని వర్గాలకు సౌకర్యంగా మారాయి. ఆఖరి మజిలీ సాఫీగా సాగుతుండడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారు. మేజర్ జీపీల్లో వీటితో పాటు మృతదేహాలను భద్రపర్చేందుకు ఫ్రీజర్లు, వైకుంఠ రథాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు.

అన్ని వర్గాలకు సౌకర్యంగా..

జిల్లాలోని 174 జీపీల్లో వైకుంఠ ధామాలు పూర్తి కావడంతో ప్రజలకు సౌకర్యంగా మారాయి. దహన సంస్కారాలకు ప్రత్యేక ప్లాట్‌ఫామ్‌లతో పాటు నీటి కోసం బోరు, మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఏర్పాటు చేశారు. అంత్యక్రియలకు హాజరయ్యే ప్రజలు స్నానాలు చేయడానికి, బట్టలు మార్చుకోడానికి ప్రత్యేక గదులు నిర్మించారు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. వీటితో పాటు ఉపాధి హామీ నిధులతో వైకుంఠ ధామాల వరకు సీసీ రోడ్లను నిర్మించారు. మోడల్ వైకుంఠ ధామాల్లో దేవతామూర్తుల విగ్రహాలను సైతం ఏర్పాటు చేశారు.

వైకుంఠ ధామంలోని బర్నింగ్ ఫ్లాట్‌ఫామ్

అభివృద్ధిలో ఆదర్శం.. ములుగు జిల్లా కేంద్రం

మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న ములుగును జిల్లా కేంద్రంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచింది. పల్లె ప్రగతిలో భాగంగా ములుగు జీపీకి ట్రాక్టర్లు, ట్యాంకర్, ట్రాలీలు, చెత్త సేకరణ ఆటోలతో పాటు జేసీబీని సైతం కేటాయించారు. దీంతో ప్రతిరోజూ జీపీ సిబ్బంది పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వచ్ఛ ములుగుగా తీర్చిదిద్దుతున్నారు. పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు పూర్తయ్యాయి. తొలుత పాల్‌సాబ్‌పల్లిలో నిర్మించిన వైకుంఠధామం దూరంగా ఉండడంతో ప్రజలకు భారమైంది. దీంతో మోడల్ వైకుంఠ ధామం నిర్మించాలన్న అధికారుల ఆదేశాల మేరకు మాధవరాపుపల్లిలో ఎకరం ప్రభుత్వ స్థలం కేటాయించారు. ఇందులో రూ. 10 లక్షల ఉపాధి హామీ నిధులతో వైకుంఠ ధామాన్ని పూర్తిచేశారు. దీనికితోడు కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో మరిన్ని నిధులు కేటాయించడంతో గార్డెనింగ్‌తో పాటు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు.

నూతన భవనాలు ప్రారంభించాలి

- పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- కాళేశ్వరంలో పర్యటించిన భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

కాళేశ్వరం, డిసెంబర్ 21 : కాళేశ్వరం దేవస్థానంలో ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా చేపట్టి పూర్తయిన భవనాలను వెంటనే ప్రారంభించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న పనులను నెల రోజుల్లో పూర్తిచేయాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కాళేశ్వరంలోని ఈవో కార్యాలయంలో ఈవో మహేశ్, వివిధ శాఖల అధికారులతో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా కాళేశ్వరంలో రూ.25 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనుల నాణ్యతను పరిశీలించి కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లించాలన్నారు. కాళేశ్వరంలో 129 సర్వే నంబర్‌లో మొత్తం 391 ఎకరాలుండగా 167.2 ఎకరాలు అటవీ శాఖకు కేటాయించారని, మిగిలిన 224 ఎకరాలకు గెజిట్ ప్రకారం జాయింట్ సర్వే నిర్వహించి వారంలోగా నివేదిక ఇవ్వాలన్నారు. సర్వే అనంతరం భక్తుల కోసం డార్మెటరీ హాల్ నిర్మించాలని అధికారులు, తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన 100 గదుల వసతి గృహాన్ని, భక్తులు హస్తకలు భద్రపర్చుకునే భవనాన్ని, అన్నదాన సత్రం, సీఎం అతిథి గృహాలను సందర్శించారు. విద్యుత్, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పనకు నివేదిక ఇవ్వాలన్నారు. ఆయన వెంట పీఆర్ఈఈ దీలీప్ కుమార్, డీఈ సాయిలు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఏఈ అశోక్, ఎంపీటీసీ మమత ఉన్నారు.

మాట్లాడుతున్న ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

గొత్తికోయగూడేల్లో
అంగన్‌వాడీ సేవలందించాలి

- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఏటూరునాగారం, డిసెంబర్ 21 : గొత్తికోయగూడేల్లో అంగన్‌వాడీ పిల్లలు పోషణ లోపానికి గురికాకుండా సేవలందించాలని అంగన్‌వాడీలను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఐసీడీఎస్ పరిధిలోని సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలతో గురువారం కలెక్టర్ ఐటీడీఏ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొత్తికోయ గర్భిణులు, పిల్లలు రక్తహీనతకు గురికాకుండా చూడాలన్నారు. గూడేలను సందర్శించి అర్హులను అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేయాలని సూచించారు. పీవో అంకిత్ మాట్లాడుతూ రక్తహీనతతో ఉన్న వారికి ప్రత్యేక న్యూట్రిషన్ ఆహారం అందిస్తామని, ఇందుకు సంబంధించి నివేదిక సిద్ధం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, సీడీపీవోలు హేమలత, మల్లేశ్వరి, శిరీష పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలాల వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ గౌష్ ఆలం

మేడారంలో పార్కింగ్ స్థలాల ఎంపిక

తాడ్వాయి, డిసెంబర్ 21 : మేడారం మహా జాతర సందర్భంగా భక్తులు వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలాలను గురువారం డీఎస్పీ రవీందర్, తాడ్వాయి ఎస్సైతో కలిసి ఎస్పీ గౌష్ ఆలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రైవేట్ వాహనాల్లో భూపాలపల్లి మీదుగా వచ్చే భక్తులకు, చిన్నబోయినపల్లి మీదుగా మేడారం వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనుకున్న దానికన్న ఎక్కువగా వాహనాలు వస్తే చేపట్టే చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే తాత్కాలిక వైద్యశాల ఏర్పాటు కోసం టీటీడీ కల్యాణ మండప భవనాన్ని డీఎంహెచ్‌వో అప్పయ్య పరిశీలించారు. భవనంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి మరమ్మతుల కోసం కలెక్టర్‌కు నివేదించనున్నట్లు అప్పయ్య తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER
★ఉ: 6 గం.ల నుండి మ: 12 గం.ల వరకు బైక్ ద్వారా గ్రామాల్లో తిరిగి శ్రీ విజయలక్ష్మి వెజ్ & నాన్ వెజ్ పచ్చళ్ళు అమ్మటం ద్వారా నెలకు 30 వేలు ఆపైన ఆదాయం వస్తుంది. బైక్ తప్పనిసరి. సంప్ర: 8143909459.
NTW-322883

WANTED
★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పిల్లల సేవకు ఇంటి/వంటమని, బేబీకేర్ కొరకు M/F వయస్సు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

CHANGE OF NAME
I, VYDEHI W/o DOMA ADI REDDY, R/o. H.No. 1-9-1285/A/11, Vidyuthnagar, Road No. 5, Hunter Road, near Vishnupriya garden, Hanmakonda, shall henceforth be known as RAI VYDEHI, W/o. DOMA ADI REDDY.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

సూరారంలో స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్న వైద్యులు

వ్యాధుల నిర్ధారణకు స్క్రీనింగ్ పరీక్షలు

మహదేవపూర్, డిసెంబర్ 21 : దీర్ఘకాలిక వ్యాధులు స్థూలకాయం, బీపీ, షుగర్, క్యాన్సర్‌తో పాటు ఇతర వ్యాధుల నిర్ధారణకు మండలంలోని సూరారం గ్రామంలో గురువారం అంబట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యుడు విజయ్ కుమార్ సుమారు 100 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారికి మందులను పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న వారిని పీహెచ్‌సీకి రిఫర్ చేసినట్లు వైద్యాధికారి విజయ్‌కుమార్ చెప్పారు.

అభివృద్ధి పనులు సక్రమంగా చేపట్టాలి

- ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ

ఏటూరునాగారం, డిసెంబర్ 21 : గ్రామ పంచాయతీ ద్వారా చేపట్టే అభివృద్ధి పనులను సక్రమంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏటూరునాగారం, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. పల్లె ప్రగతిలో భాగంగా చేపట్టిన నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్లు, శానిటేషన్, ప్రకృతి వనాలు తదితర అంశాలపై చర్చించారు. సమీక్షలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, సబ్ డివిజనల్ పంచాయతీ అధికారి స్వరూప, ఎంపీడీవో కుమార్, ఎంపీవోలు హనుమంతరావు, శ్రీకాంత్, రామకృష్ణ పాల్గొన్నారు.

వైద్యసేవలపై ఆరా

మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాల, వివరాలు నమోదు చేస్తున్న సమయంలో సమస్యలు ఎదురైనప్పుడు ఏ అధికారిని కలిస్తే పరిష్కారమవుతుందో వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కం టాక్స్ పీ సుధాకర్, ఆదాయపు పన్ను అధికారులు మాధవి, వెంకటల క్ష్మి, కిరణ్ కుమార్, ఎస్‌వోటు జీఎం వెంకటయ్య, డీజీఎం అజ్మీరా తుకారాం పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న శ్రీజ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ శ్రీజ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలోని ప్రసూతి గది, ఎస్ఎన్‌సీయూ వార్డు, లేబర్ రూంలను పరిశీలించారు. చిన్న పిల్లలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతుందో లేదో తెలుసుకున్నారు. ఆమెవెంట వైద్యాధికారి అనిల్, హెచ్‌ఎం సాంబ శివరావు, హెడ్ సిస్టర్ నాగదేవి ఉన్నారు.

గ్రామ సభలో మాట్లాడుతున్న భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ , పక్కన ఎస్పీ గౌష్‌ఆలం

రామచంద్రాపురం ఇసుక క్వారీకి ఆమోదం

- మండలంలో పెసా గ్రామ సభలు
- పాల్గొన్న భద్రాచలం ఐటీడీఏ పీవో

వెంకటాపురం (నూగూరు), డిసెంబర్ 21 : మండలంలోనివీరభద్రవరం, అంకన్నగూడెం, పూజారిగూడెం, రామచంద్రాపురం సుబ్రమణ్యకాలనీ గ్రామాల్లో గురువారం అధికారులు పెసా గ్రామ సభలు నిర్వహించారు. సభలకు భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ హాజరై మాట్లాడారు. రెవెన్యూ గ్రామాల్లోని గిరిజన కుటుంబాలు ఒకటే సొసైటీలో ఉండాలని సూచించారు. కాగా వీరభద్రవరం, అంకన్నగూడెం, పూజరిగూడెం పెసా గ్రామ సభలు వాయిదా పడగా, రామచంద్రాపురం ఇసుక క్వారీ నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్పీ గౌష్‌ఆలం, వెంకటాపురం తహసీల్దార్ సరికొమ్ముల సమ్మయ్య, డీటీ మహేందర్, ఎంపీడీవో అడ్డూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాను కలిసిన ములుగు ఎంపీపీ

పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంపీపీ

ములుగురూరల్, డిసెంబర్ 21 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవీ సుధీర్‌యాదవ్ గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన పల్లాకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 21 : విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. గురువారం ఆయన ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసి మందులు, ట్యాబ్‌లు, రికార్డులను పరిశీలించారు. డెంగీ, మలేరియా, జ్వరాల వివరాలను మెడికల్ ఆఫీసర్ శివాజీని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల్లో సిబ్బంది, వైద్యాధికారుల సంతకాలు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు విద్యార్థుల ఎంపిక

చిట్యాల/ కాటారం/ మహాముత్తారం, డిసెంబర్ 21 : భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో జరిగిన నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో చిట్యాల, కాటారం, మహాముత్తారం మండలాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వారిలో చిట్యాల కస్తూర్బా విద్యార్థినులు రాజేశ్వరి, జీవన, కాటారం కేజీబీవీకి చెందిన విద్యార్థినులు బీ శ్రావణి, డీ సాత్విక, మహాముత్తారం మండలం స్తంభంపల్లి పీపీ గ్రామానికి చెందిన పసుల రవికుమార్ ఉన్నారు. ఈ నెల 23న కామారెడ్డిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. వీరిని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పూతల సమ్మయ్య, పీఈటీ సాంబమూర్తి, ప్రసాద్, సారంగపాణి, కాటారం కేజీబీవీ విద్యార్థులు, పీఈటీ రాజేశ్వరిని ప్రిన్సిపాల్ చల్లా సునీత అభినందించారు.

ఆదాయపు పన్ను వివరాలు నమోదు చేయండి

- జాయింట్ కమిషనర్ అతిథి గోయల్

మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్ అతిథిగోయల్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 21: ఆదాయపు పన్ను వివరాలు నిజాయితీగా నమోదు చేయాలని ఆ శాఖ జాయింట్ కమిషనర్ అతిథి గోయల్ అధికారులను ఆదేశించారు. గురువారం సింగరేణి జీఎం కార్యాలయంలో భూపాలపల్లి ఏరియాలోని ఆయా గనుల సంక్షేమ అధికారులు, సహాయకులు, కాంట్రాక్టర్లతో ఆదాయపు పన్ను నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా భూపాలపల్లి సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథి గోయల్ మాట్లాడుతూ ఆదాయ పన్నుకు సంబంధించిన వివరాలు, వెబ్‌సైట్లలో నమోదు చేయాల్సిన పద్ధతి, ఇప్పటి వరకు చేస్తున్న తప్పొప్పులపై క్లుప్తంగా వివరించారు. వెబ్‌సైట్ల లో

డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ

మంగపేట, డిసెంబర్ 21 : మండలంలోని రాజుపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు గురువారం హెచ్‌ఎం రావుల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంశ్రీ కింద ఎంపికైన నేపథ్యంలో మొదటి దశలో ఉన్న పీఎంసీ పాఠశాలల ఉపాధ్యాయులందరికీ డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో జాతీయస్థాయిలో ఉపాధ్యాయులందరికీ డిజిటల్ టెక్నాలజీని సునాయసంగా ఉపయోగించడం, డిజిటల్ సిలబస్, లెసన్ ప్లాన్స్, విజన్ టు చేంజ్, ఎడ్యుకేషనల్ ట్రాన్స్ఫర్మేషన్ ఫ్రేమ్ వర్క్ అంశాలపై అవగాహన పెంపొందుతుందన్నారు.

ఇద్దరు వ్యక్తులకు రిమాండ్

మహదేవపూర్, డిసెంబర్ 21 : మండలంలోని ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం భూపతి దేవేందర్, విజ్జాన్ మండలకేంద్రానికి చెందిన గుడాల శ్రీనివాస్ వద్ద అప్పుగా రూ.3 లక్షలు తీసుకున్నారు. అప్పు తీర్చాలని శ్రీనివాస్ వారిని అడగగా మరో రూ.2 లక్షలు ఇస్తేనే మొత్తం డబ్బులు ఇస్తామన్నారు. దీంతో మరో రూ.లక్ష ఇవ్వడంతో తీసుకొని పారిపోయారు. శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేయగా గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ములుగుకు వెయ్యి క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లు

ములుగురూరల్, డిసెంబర్ 21 : క్రిస్మస్ పండుగ సందర్భంగా ములుగు నియోజకవర్గంలోని నిరుపేద క్రైస్తవులకు పంపిణీ చేసేందుకు వెయ్యి గిఫ్ట్ ప్యాకెట్లు సిద్ధం చేసినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎన్ జెర్సన్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటితో పాటు విందు ఏర్పాటు చేసేందుకు రూ. 2లక్షలు వచ్చాయన్నారు. మంత్రి సీతక్క సమయం తీసుకొని రెవెన్యూ డివిజన్ అధికారి, తహసీల్దార్, సీసీవోసీ కమిటీ ద్వారా గిఫ్ట్ ప్యాకెట్లు అందించనున్నట్లు చెప్పారు.

నేడు జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 21: ప్రముఖ గణిత శాస్త్ర వేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకుని నేడు (డిసెంబర్ 22) టెన్త్ విద్యార్థులకు జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు డీఈవో రాంకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 18న పాఠశాల స్థాయిలో, 20న మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. కలెక్టరేట్‌లో శుక్రవారం మధ్యాహ్నం జిల్లా స్థాయి టెస్ట్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్రపతి ముర్ముకు ధన్యవాదాలు

మహదేవపూర్, డిసెంబర్ 21 : యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో చేనేత కార్మికులు ఏర్పాటు చేసిన భీం మిలియన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేనేత పరిశ్రమను గుర్తించి కళను ప్రోత్సహించడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని ప్రకటించడం శుభపరిణామం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ అన్నారు. 2021లో పోచంపల్లిని ప్రపంచ ఉత్తమ పర్యాటక గ్రామాల్లో ఒకటిగా ప్రకటించడం, పోచంపల్లితో పాటు రాష్ట్రంలోని వరంగల్, సిరిసిల్ల, గద్వాల, నారాయణపేట, సిద్ధిపేట, పుట్టపాక వస్త్రాలకు జీఐ ట్యాగ్ రావడం సంతోషకరమన్నారు. చేనేత పరిశ్రమను గుర్తించిన రాష్ట్రపతి ముర్ముకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

108 వాహనాల తనిఖీ

ములుగురూరల్, డిసెంబర్21 : ములుగు ప్రభుత్వ దవాఖానలో 108 వాహనాల పనితీరును ప్రోగ్రామ్ మేనేజర్ శివ కుమార్, జిల్లా మేనేజర్ చంద్రశేఖర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు 108 సిబ్బందితో మాట్లాడారు. అత్యవసర సమయాల్లో రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలన్నారు.

విజయం దిశగా పోటీపడాలి

ఏటూరునాగారం, డిసెంబర్ 21 : క్రీడల్లో ప్రతి ఒక్కరూ విజయం దిశగా పోటీ పడాలని ఏటీడీవో దేశీరాం నాయక్ అన్నారు. స్థానిక కుమ్రంభీం స్టేడియంలో నిర్వహిస్తున్న గిరిజన విద్యార్థుల జోనల్ స్థాయి క్రీడోత్సవాల్లో పలు ఆటల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు షీల్డ్‌లు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై అక్కడ కూడా విజయం సాధించి ఐటీడీఏ పేరు నిలబెట్టాలని దేశీరాం సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి కుమార్, ఏవో పరశురాం, ఏసీఎంవో రవీందర్, హెచ్‌ఎంలు సారంగపాణి, శ్రీనివాస్, ఆదినారాయణ పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యం లక్ష మొక్కలు

గోవిందరావుపేట, డిసెంబర్21 : మండల వ్యాప్తంగా హరిత హారం కార్యక్రమంలో భాగంగా లక్ష మొక్కలు నాటేందుకు టార్గెట్‌గా పెట్టుకున్నట్లు ఎంపీడీవో జే ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఒక్కో జీపీలో 5వేల మొక్కలు నాటేందుకు నర్సరీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బం